


**ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 20 మార్చి, 2025 | పేజీలు : 08

# ఆరుతడి పంటలకు ప్రాధాన్యత

## ఆదర్శ రైతు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/చిట్యాల:** వరిసాగు కంటే ఆరుతడి పంటలకు రైతులు ప్రాధాన్యతనివ్వాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటి పరిధిలో రైతు కొణతం సత్తిరెడ్డి ఆరుతడి పంటలను పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న విషయాన్ని తెలుసుకుని బుధవారం ఆయన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఆయన నుండి ఆరు తడి పంటల గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరి పండించడానికి సాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, భూమిలో నీటి శాతం తగ్గిపోతుండటంతో కూరగాయలు, పండ్లు తదితర ఆరుతడి పంటలకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు. ఈ పంటలను మార్కెట్‌లో అమ్మడం సులువుగా ఉంటుందని, లాభాలు కూడా బాగుంటాయని అన్నారు. సాగు నీరు లభ్యత కొరత ఉన్న ఈ సమయంలో రైతులు ప్రత్నామ్నాయ మార్గాలను అన్వేషించుకోవడం మంచిదని కలెక్టర్ సూచించారు. మెట్ట పంటలు, పండ్లు, కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలని అన్నారు. ఫామ్ పాండ్స్ ఏర్పాటు చేసుకునిన సూక్ష్మ , బిందు సేద్యం ద్వారా పంటలను సాగు చేసుకోనే దిశగా రైతు సత్తిరెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా కూరగాయలు, పండ్లు సేంద్రీయ పద్దతిలో పండిస్తున్న విషయాన్ని తెలుసుకుని అతనిని కలెక్టర్ అభినందించారు. ఆమె వెంట జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్, ఇంఛార్జ్ హార్టీ కల్చర్ అధికారి అనంతరెడ్డి, ఎంపిడివో జయలక్ష్మి, మండల వ్యవసాయాధికారి గిరిబాబు, సహాయ వ్యవసాయాధికారులు మనీష, వాసుదేవ్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులు తెలంగాణ రైసింగ్‌కు సూచిక

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/మోటకొండూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్ని వర్గాలకు అనుకూలంగా భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉందన్నారు. ఈ బడ్జెట్ చూసి బీఆర్ఎస్ పార్టీ జీర్ణించు కోలేక బడ్జెట్ పై విమర్శలు చేస్తోందన్నారు. పేద, బడుగు, రైతు, విద్య కోసం, మహిళలకు ఉపయోగపడేలా ఉన్న ఈ బడ్జెట్‌ను జీర్ణించుకోలేకపోతున్నారని, రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాల్లర్ కు చేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారని తెలిపారు.బడ్జెట్ లో మహిళలకు, రైతులకు, విద్య కోసం పెద్దపీట వేస్తామని. యువతకి యువ వికాసం పై కూడా బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని,గతంలో దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ వాళ్లు తెలంగాణ ప్రజలను బిఅరెస్ కూని చేసిందన్నారు. కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం చేశారని,మామా, అల్లుడు, బామ్మర్ది కలిసి తెలంగాణను మోసం చేశారని,తాము ప్రవేశపెట్టిన బడ్జెట్ రైసింగ్ తెలంగాణకు సూచిక అని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

# సామాన్యులకు నాణ్యమైన బియ్యం సరఫరా

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సామాన్య ప్రజలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో సివిల్ సప్లై అధికారులు, హుజూర్‌నగర్ డివిజన్‌లోని 7 మండలాల రేషన్ డీలర్ల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహిస్తామని, వారి సమస్యలను తమకు ప్రత్యేక్షంగా తెలియపరిస్తే ఒక్కోక్క సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. రేషన్ డీలర్లు రాజకీయ పార్టీల సమావేశాలకు హాజరు కాకుడదని తెలిపారు. రేషన్ డీలలర్లు విధి నిర్వహణలో అవకతవకలు పాల్పడితే డీలర్ షిఫ్ రద్దు చేసి క రమినల్ కేసు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌ఓ రాజేశ్వర్, డిఎం ప్రసాద్, ఎసిఎస్‌ఓ శ్రీనివాస్ రెడ్డి, రేషన్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు అభినందనలు

**ప్రజాపక్షం/డిండి;** ఎంఎల్‌ఏ కోటా నుండి ఎంఎల్‌సిగా ఎన్నికైన సిపిఐ ఎంఎల్‌సి, సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యంను బుధవారం ఏఐఎస్‌ఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ కార్యదర్శి బొడ్డుపల్లి జయంత్ మార్యద పూర్వకంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుమ్ భవన్‌లో కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాస్, రమేష్‌లు ఉన్నారు.



# ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొడ్డా వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు ప్రసాద్ లు అన్నారు. బుధవారం కోదాడ పరిధిలోని తమ్మరలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోదాడ మండల నాల్గవ మహాసభల సందర్భంగా రైతు సంఘం జెండాను ఆవిష్కరించి అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయరంగ సమస్యలను పరిష్కరించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన రెండు లక్షల రుణమాఫి కాని మిగిలిపోయిన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలన్నారు. రైతు బరోసా నిధులు పూర్తిస్థాయిలో నేటి వరకు జమకాలేదని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, రైతు సంఘం సహాయ కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి, పోతురాజు రాజేశ్వరరావు, దంతాల శేషయ్య, కొండా కోటేశ్వరరావు, రామకృష్ణ, బత్తినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ

# పోలీసులతో భాగస్వాములవ్వాలి

## మల్టీజోన్ 2 ఐజిపి సత్యనారాయణ



**ప్రజాపక్షం/సూర్యాపేట:** శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు పోలీసులతో భాగస్వాములు కావాలని మల్టీలోజన్2 ఐజిపి సత్యనారాయణ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి కె నరసింహతో కలిసి పోలీస్ అధికారులతో సమమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టిఇంచే వారిపై నిఘా పెంచాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అనుక్షణం పర్యటిస్తూ ప్రజలతో మమేకమైన శాంతియుత సమాజంలో పౌరులు, ప్రజల పాత్రపై, అసాంఘిక చర్యల నిరోధం, సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. సమాజంలో ఆధిపత్యం కోసం దాడులు చేసుకోవడం బాదాకరమని, ఇలాంటి చర్య నేరమన్నారు. ఎవరైన ఇలాంటి చర్యలకు పాల్పడిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేందుకు పోలీఈస్ శాఖ అనుక్షణం పని చేస్తుందన్నారు. ఎవరైన ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టిస్తే సహించేది లేదన్నారు. పోలీస్ సఇబ్బంది గ్రామాలు, పట్టణాల్లో పర్యటిస్తూ సమస్యలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. పౌరుల ఎవరైన చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకుడదని హెచ్చరించారు. సమస్యలు ఉంటే చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని చెప్పారు. పౌరులు చట్టపరిధికి లోబడి నడుచుకోవాలన్నారు.



## ఆర్థికసాయం

ప్రజాపక్షం/మునగాల: మండలంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. నేడు దశ దిన కర్మ సందర్భంగా తాడ్వాయి ఎమ్మార్పీ ఎస్ నాయకులు స్పందించి మృతుని కుటుంబానికి 35100రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. మృతుడు కుమార్తె రమ్యా స్నేహితులు 15వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాతంగి వెంకటేశ్వర్లు, మచ్చ శంకర్, జిల్లేపల్లి సుమన్, శ్రీనివాస్, సొంపంగు గోపి పాల్గొన్నారు.

## మెరుగైన విద్యను అందించాలి



ప్రజాపక్షం/మునగాల: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తాడ్వాయి తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే విద్య బోధనలో మార్పు రావాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థుల హాజరుపట్టికను పరిశీలించారు. విద్యార్థులు చదువుతున్నతీరును ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు నెమ్మాది ఉపేందర్, అమరగాని సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ సమీపంలోని ఇందిర ఆనాథవృద్ధాశ్రమంలో అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన గంగారి సంతోష్‌తేజ దంపతుల కుమారుడు గుహన్స్ చౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు, మానసిక వికలాంగులకు కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా దాత సంతోష్ మాట్లాడుతూ అనాధ వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ, నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ముత్తవరపు రమేష్, గుడుగుంట్ల విద్యాసాగర్, సీనియర్ సిటిజన్స్ ఆరె రామకృష్ణారెడ్డి, ముస్కుల గోవిందరెడ్డి, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పేరు గొప్ప.. ఊరు దిబ్బగా రాష్ట్ర బడ్జెట్



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేరు గొప్ప.. ఊరు దిబ్బగా ఉందని బ్యాంకింగ్ రంగ నిపుణులు పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బడ్జెట్‌లో సింహభాగం వడ్డీ చెల్లింపులకు పోగా, ప్రస్తుత బడ్జెట్‌లో సుమారు 70వేల కోట్లు లోటును మళ్లీ అప్పుల ద్వారా, 24వేల కోట్లు హైద్రాబాద్ నగరంలో విలువైన స్థలాలను అమ్మటం ద్వారా సమకూర్చుకొనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన ఎన్నికల వాగ్దానం ఆరు గ్యారంటీల వ్యయంగాని, వాటి అమలుకు ఒక కార్యచరణ, ప్రణాళిక ప్రకటించలేదన్నారు. మొత్తం రెవెన్యూ వ్యయంలో ఆరు గ్యారంటీల అమలుకు ప్రత్యేక నిధులు ప్రస్తావనే లేదన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూల్ ప్రారంభించాలనే సంకల్పం గొప్పదన్నారు. దీంతో పాటు స్కిల్స్ డవలప్‌మెంట్ కోసం ఖర్చు చేసే నిధుల ప్రకటన మంచి చర్యగా వివరించారు. వార్షిక బడ్జెట్ ప్రణాళిక పద్ధులను యధావిధిగా అంకెలను పెంచారు కానీ కాంగ్రెస్ మార్క్ బడ్జెట్‌గా కసరత్తు చేసినట్లుగా లేదన్నారు.గ్రామీణ ప్రజల, రైతుల ఆదాయం పెరగటానికి నిర్దిష్టమైన ప్రణాళికలు ఏమి లేవుని, సరైన కసరత్తు చేయకుండా ప్రవేశపెట్టి ప్రజలకు బడ్జెట్ నిరాశనే మిగిల్చిందన్నారు.

# మానవాళిని ఆందోళనకు గురి చేస్తున్న ట్రంప్ చర్యలు




ప్రజాపక్షం/సూర్యాపేట: అమెరికా అధ్యక్షులు ట్రంప్ చర్యలు ప్రపంచ మానవాళికి ఆందోళనకు గురి చేస్తున్నాయని ఎంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ తరగతులు జిల్లా కార్యదర్శి నజీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పరిణామాలు రోజుకో తీరు మారుతున్నాయని, ఇటీవల అమెరికాలో అధికారంలో వచ్చిన ట్రంప్ దుందుడుకు విధానాలను అనుసరిస్తున్నారని చెప్పారు. శ్రీలంకలో వామపక్ష ప్రభుత్వం అధికారంలో వచ్చిపెట్టుబడిదారి వ్యవవస్థ ప్రపంచంలో శాశ్వతం కాదని స్పష్టం చేసిందన్నారు. ప్రజలను చైతన్యం చేసేలా ఎంసిపిఐయు కార్యకర్తలు పోరాటాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, ఎన్ రెడ్డి హంసారెడ్డి, మంద రవి, కుంభం సుకన్య, నర్ర ప్రతాప్, అనిల్ కుమార్, నాగార్జున, వెంకన్న, సావిత్రి, కాశీ, సోమన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



ప్రజాపక్షం/చివ్వెంల: విద్యార్థులు పరీక్ష సమయంలో ఏలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా ఉంటేనే పరీక్షలు బాగా రాయగలరని ప్రముఖ వైద్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ రామమూర్తి యాదవ్ అన్నాఆరు. బుధవారం మండల పరిధిలోని గుంపుల తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యాయవాది, మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రితో కలిసి ప్యాడ్లు, పెన్నులతో పాటు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోని వాటి సాధన కోసం కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, చదువుకున్న పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, గోవిందరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల సంబురాలు



ప్రజాపక్షం/కోదాడ: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ దక్షణ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతబాబు మాదిగ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం యాదగిరి, బాణాల అబ్రహం, కందుకూరి నాగేశ్వరరావు, స్వామి, పిడమర్తి బాబురావు, ఏర్పుల చిన్ని, వెంకటి, సొంపంగు శ్రీను, కుడుముల కళ్యాణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

**బచ్చలకూర నాగరాజు ఆధ్వర్యంలో....**

సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్గీకరణ బిల్లును ఆమోదించడం పట్ల టిఎమ్మార్పీఎస్ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూర నాగరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కర్లసుందర్‌బాబు, లలిత, కర్ల కాంతారావు, గంధంరంగయ్య, కలకొండ ఆదినారాయణ, కందుల శ్రీను, వంశీ, వేణు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





## స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాపక్షం/కోదాడరూరల్ : కోదాడ మేళ్లచెరువు ప్రధాన రహదారిపై కాపుగల్లు క్రాస్ రోడ్డు వద్ద ఇటీవల కాలంలో అనేక రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, ఈ ప్రమాదాల్లో అనేక మంది చనిపోయి, పలువురు గాయాలైన సంఘటనలు చాల ఉన్నాయని అధికారులు తక్షణమే స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ఆర్అండ్‌బి ఎఇ సత్యనారాయణకు కాపుగల్లు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు దొంతగాని అప్పారావు మాట్లాడుతూ కాపుగల్లు క్రాస్‌రోడ్డు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బోసుబాబు, గోపి, సతీష్, కె.వీరబాబు, నాగరాజు, సాయి, కె.వెంకటేశ్వర్లు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సునీత విలియమ్స్‌కు తేజ విద్యార్థుల స్వాగతం



ప్రజాపక్షం/కోదాడ: భారత సంతతికి చెందిన సునీత విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ భూమికి చేరుకున్న సందర్భంగా బుధవారం తేజ పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన వీరిద్దరు మరో అస్ట్రోనాట్లతో కలిసి సురక్షితంగా భూమికి చేరుకున్నారు. క్రూ డ్రాగన్ వ్యోమనౌక బుధవారం తెల్లవారుజామున వీరిని ఫ్లోరిడా తీరంలో దించింది. ఈ సందర్భంగా స్థానిక తేజ టాలెంట్ పాఠశాల విద్యార్థులు ఫిజిక్స్ విభాగం అధిపతి ఎస్ఎల్ఎన్ సారథ్యంలో సునీత విలియమ్స్, వ్యోమగాముల వివరాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జానకిరామయ్య, ప్రిన్సిపాల్ అప్పారావు, ప్రిన్సిపాల్ సోమనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నర్రా శ్రీపాల్‌రెడ్డి

ప్రజాపక్షం/మునగాల: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముకుందాపురం గ్రామానికిచెందిన నర్రా శ్రీపాల్‌రెడ్డికి కిసాన్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, కోదాడ నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాతంగి బసవయ్య ల చేతుల మీదుగా కిసాన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రైతు సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన రైతులకు అందే విధంగా చూస్తానని అన్నారు. నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, కాసర్ల శ్రీనివాస్, వేనేపల్లి వీరబాబు, జిల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బిసిలకు రిజర్వేషన్లు పెంపు హర్షణీయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై సీఎం రేవంత్‌రెడ్డి కృషి చారిత్రాత్మకమని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్రపిడత సురేష్‌యాదవ్ అన్నారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అసెంబ్లీలో స్థానిక విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సంబంధించిన బిల్లులకు ఆమోదం తెలపడం గొప్ప విషయమన్నారు.

## బిసి బిల్లు ఆమోదం పట్ల హర్షం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు 42శాతం పెంచుతూ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా బీసీ బిల్లుకు ఆమోదం తెలపడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బీసీ బాలుర వసతిగృహంలో మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం బీసీల ఐక్యత, పోరాట స్పూర్తికి నిదర్శనమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీపీఐ, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, బీసీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్, నాగరాజు, శంకర్, చందు, రవి, సిద్ధు, గోపి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హింగ్లా మాత ఆలయానికి విరాళం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని కొర్ర తండాలో కొలువుతీరుతున్న హింగ్లా మాత ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ రూ. 2,00,009 విరాళంను ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం కొర్ర తండాలో రమేష్‌నాయక్ మాట్లాడుతూ హింగ్లా మాత కరుణాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో బావోజి కంద్యానాయక్, గోపాల్‌నాయక్, మాజీసర్పంచ్ కొర్ర లచ్చిరాంనాయక్, పూజారిలు లక్కిరాం, తులసిరాం, తండా పెద్దలు బాగుడు, కొమ్యా, చత్రియా, నామా, మోత్య, తనీషా, నాను, శంకర్, యువజన కాంగ్రెస్ నాయకుడు కొర్ర నాగరాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలం చందేపల్లిలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అసిస్టెంట్ కుక్  ఖాళీని అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అసిస్టెంట్ కుక్ పోస్ట్‌కు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలులోపు వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు ఈనెల 20 నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తగిన ధ్రువీకరణ పత్రాలను జతపరచి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అందజేయాలని కోరారు.

## ఓటర్ జాబితా మార్పులకు సహకరించాలి




**ప్రజాపక్షం/ నల్లగొండ :** ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా చేర్పులు మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని నల్లగొండ రెవెన్యూ డివిజనల్ అధికారి అశోక్ రెడ్డి అన్నారు. నల్లగొండ నియోజకవర్గం వివిధ రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆన్లైన్లో రోజువారి ఓటర్ నమోదు అవుతున్న ఫామ్ 6,7,8 ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశములపై నిర్వహించిన ఆర్‌డిఓ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా అభ్యంతరాలు, ఓటర్ కాని విషయాలు చిరునామా మార్పు బదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కలిపించిందన్నారు. ఎన్నికల ప్రక్రియ కాకుండా ఓటర్ జాబితా తయారీ ప్రక్షాళనలు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, తిప్పర్తి తహశీల్దార్లు ,డిఏఓ తహసిల్దార్ ఎలక్షన్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ఎలక్షన్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడుకు బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా



**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** మండలంలోని పాములపాడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టినప్పటికీ గ్రామాల్లో బస్సు రాకపోవడంతో మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని అన్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు ఆర్టీసీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి పాములపాడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో పఠాని శ్రీను, తంగెళ్ల నాగమణి, అయితగాని విష్ణు, మునగాల నారాయణరెడ్డి, ఎలిజాల రమేష్, చింతచెర్ల శ్రీను, సబ్బు రవీందర్, వెంకట్‌రెడ్డి, పరుశురాములు, నాగయ్య, అంజయ్య, జానమ్మ, పుల్లమ్మ, నాగరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం





**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ఎదుల ఎల్లయ్య ఆద్వర్యంలో చౌరస్తాలోని డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మారుపాక గోపాల్ మాదిగ, కూర సాలయ్య, మాజీ సర్పంచ్‌లు గడ్డం శ్రీరాములు, పంది రుద్రమ్మ శ్రీను, మాజీ ఎంపిటిసి పేర్వాల వెంకటయ్య, పంది అనిల్, వస్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చిట్యాలః** తెలంగాణ శాసనసభలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఆమోదించిన నేపథ్యంలో ఎస్‌సి వర్గీకరణ పోరాట యోధులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఎంఆర్‌పిఎస్ నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు.  ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంఛార్జ్ మేడి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్, నాయకులు నోముల పురుషోత్తం, మేడి కృష్ణ, జిట్ట రవి, రుద్రవరం పాపయ్య, పాల రమేష్, జోగు ప్రవీణ్, మంకాల శ్రీను, వలిగొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాడి సాధించిన మాదిగజాతిఇ మహాత్ముడు మందకృష్ణ మాదిగ అని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు చింత నవిన్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, చింతలపాటి చిన్నశ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, రవి మాదిగ, సైదులు మాదిగ, దయానంద్, లింగస్వామి, మేడి కృష్ణ, భిక్షపతి పాల్గొన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బీసిలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రమావత్ లాలునాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్‌నాయక్, మాజీ ఎంపిటిసి మాడ్గుల యాదగిరి, శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ రవినాయక్, కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు మంగ్యనాయక్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు కంటిమీద కునుకు లేకుండా చేసేలా రాష్ట్ర బడ్జెట్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేసేలా ఉందని టిపిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రూ. 3,04,965 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం పాటిస్తూ ప్రజలకు ఆర్థికిస్థైర్యాన్ని ఇస్తూ, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ల కంటే ఇది ఎంతో అత్యుత్తమైన బడ్జెట్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ బడ్జెట్ సూచికగా నిలుస్తుందన్నారు. ముఖ్యమైన రంగాలకు గతంలో ఎన్నడు లేని విధంగా కేటాయింపులు జరిగాయని చెప్పారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక ప్రా ధాన్యత ఇస్తూ, సమతుల్య పురోగతిని సాధించేలా బడ్జెట్ ఉందన్నారు.

## ఉచిత నేత్ర శిబిరం సద్వినియోగం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ఈ నెల 24న మిరాకిల్ వర్కర్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు డా. కోనేరు ప్రభు ప్రసాద్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు.  ఎమినేంట్ పా స్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు హెచ్‌డి జాన్, మిరాకిల్ గౌరవ అధ్యక్షుడు ఎండి. టైటాస్, సభ్యులు ఆర్. జకరయ్య, ఆజాము, యా దిద్య, గోపాల కృష్ణ, దయాపతి, శాలేము రాజు, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఎలిషా, దేవకుమార్, ప్రసాద్, హవిల్‌కుమార్ పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఈనెల 21 నుండి జరగబోవు పదవ తరగతి పరీక్ష ఏర్పాట్లపై మండల విద్యాధికారులు, పరీక్ష సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు , డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టరు హనుమంతరావు జూమ్ మీటింగ్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఇట్టి సమావేశంలో 10వ తరగతి పరీక్షలు సజావుగా జరగడానికి చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించేలా  చీఫ్ సూపరింటెండెంట్లు , డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ రివ్యూ మీటింగ్‌లో జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ రఘురాం రెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు ,డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఎఫ్‌డిఐని ఎల్ఐసిలో ప్రవేశపెట్టొద్దు



**ప్రజాపక్షం/చండూరుః** వంద శాతం ఎఫ్‌డిఐని ఎల్ఐసిలో ప్రవేశపెట్టవద్దని డిమాండ్ చేస్తూ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (liafi) ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రోజున భారతదేశంలో ఉన్న ఎల్ఐసి ఏజెంట్లతో కలిసి ఢిల్లీలోని రాంలీల మైదానంలో నల్లగొండ బ్రాంచ్ టూ ఏజెంట్లు  ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ బ్రాంచ్‌టూ సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ , ఆల్ ఇండియా లియాఫీ నాయకుడు కట్ట వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వంద శాతం ఎఫ్‌డిఐని ఎల్ఐసిలో ప్రవేశపెట్టడం ద్వార అందులో పనిచేసే ఏజెంట్లు పూర్తి స్థాయిలో నష్టపోయో పరిస్థితి వస్తుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జానకిరెడ్డి, మునీందర్‌రావు, గండు సత్యనారాయణ, గండు  వెంకట్‌గౌడ్ ,ఆర్. వెంకటేశ్వర్లు, కోటగిరి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## నేడు ఎంఎల్‌సి సత్యంకు సన్మానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా ఇటీవల ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకు ఈనెల 20న నల్లగొండ మగ్దూమ్ భవనలో సన్మానం నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీర స్వామి తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి హాజరవుతున్నారు.కావున గ్రామ శాఖ కార్యదర్శిలు, మండల కౌన్సిల్ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు ఉదయం 11 గంటలకు నల్లగొండ సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకోగలరని కోరారు.

## 25న ప్రభుత్వ వైద్యశాలలో బోధన సిబ్బంది పోస్టులకు ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ విభాగంలో బోధన సిబ్బంది ప్రొఫసర్ (4) అసోసియేట్ ప్రొఫసర్ ప్రొఫసర్(16) అసిస్టెంట్(15) సీనియర్ అసిస్టెంట్(12) ట్యూటర్(13) పోస్టులను తాత్కాలిక కాంట్రాక్టర్ పద్ధతిలో ఈనెల 31 కాల పరిమితి వరకు అదేవిధంగా ఈనెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిం చడం జరుగుతుందని ఉదయం పది గంటల నుండి ప్రారంభమవుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** పట్టణంలోని హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను నకిరేకల్ శాసనసభ్యులు సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి.దుదిమెట్ల సతయ్య. ప్రజ్ఞాపురం సత్యనారాయణ. దోసపాటి ప్రసాద్, జాల సైదులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**ప్రజాపక్షం/నందికొండ:** హిల్ కాలనీలోని ఐ.పి.ఎస్ పాఠశాల లో బుధవారం కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్నారులు ప్రత్యేక దుస్తులు రోబ్స్ ధరించి అందరినీ ఆకట్టుకున్నారు.యుకెజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ జ్యాన్సెన్ గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే ఉపాధ్యాయుల పాత్ర ఎంత ఉంటుందో తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ఉండాలని అందుకువిద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నర్సింహ్మాస్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ (మఠంపల్లి):** జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి మట్టపల్లిలోని శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి పుణ్యక్షేత్రాన్నికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు దేవాలయ చైర్మన్ విజయ్ కుమార్, ఈఓ నవీన్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదమంత్రాలతో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీ లక్ష్మీ నర్సింహ్మాస్వామి చిత్రపటాన్ని బహుకరించి శాలువాలతో సత్కరించారు. దేవాలయ పూజారులు పణిభూషణ చార్యులు, పద్మనాభ చార్యులు, దేవాలయం యొక్క విశిష్టత, చరిత్ర, పూజా విధానాలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ కృష్ణనది ఒడ్డున శ్రీ లక్ష్మీ నర్సింహ్మాస్వామి దేవాలయం ఉండడం భక్తులను ఆహ్లాదపరుస్తుందన్నారు. స్వామివారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టమన్నారు. ఆర్‌డిఓ శ్రీనివాసులు, సిఐ చలమందరాజులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్‌సి వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫోటో ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్



కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్‌పి సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, గండి చెరువు వెంకన్న గౌడ్,కూసుకుంట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్,కత్తుల కోటి,గాలి నాగరాజు, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, పెరిక హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం అభినందనీయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తమ కుటుంబసభ్యుడు మరణించిన బాధలోనూ నేత్రదానం చేసి ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘటన మిర్యాలగూడలో జరిగింది. పట్టణంలోని రవీంద్రనగర్‌కు చెందిన ముడావత్ నాగు(34) బుధవారం తెల్లవారుజామున 2.30గంటల సమయంలో ప్రాణాలకు కోల్పోయాడు. మరణాంతరం వారి కుటుంబసభ్యలను డైమండ్ నేత్రనిది ఐ బ్యాంకు టెక్నీషియన్ బచ్చలకూ రమేష్ కుటుంబసభ్యుల అంగీకారంతో నేత్రాలను సేకరించారు. ఐ డైమండ్ నేత్రనిధి ఛైర్మన్ లయన్ మాశెట్టి శ్రీనివాస్ స్తానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి కుటుంబసభ్యులను పరామర్శించి నేత్రదానం గురించి వారికి నచ్చ జెప్పారు. ఇద్దరు అంధులకు చూపునిచ్చే అవకాశం ఉంటుందని చైతన్యపరచడంతో నేత్రాలను తీసి వెంటనే డాక్టర్ అగర్వాల్ ఐ బ్యాంకు హైద్రాబాద్‌కు పంపించారు. ఈనెల 18న నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన దూదిమెట్ల లక్ష్మయ్య(65) నేత్రాలను కూడా డైమండ్ ఐ బ్యాంక్ వారు తీశారు. నేత్రదానం మహాదానమని ముందుకు వచ్చినందుకు కుటుంబసభ్యులకు డైమండ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామానికి చెందిన నూనే ప్రేమలతకు రూ.33వేలు, చిన్నరాములుకు రూ.25వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా వాటిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి అందచేసి మాట్లాడారు. పేదలు సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రవీందర్‌రెడ్డి, మంద శేఖర్, గురువారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, మంద సైదులు, లలిత, రవి, మట్టయ్య, మచ్చ నాగరాజు పాల్గొన్నారు.





## పరీక్షా సామాగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు నారాబత్తుల జనార్ధనాచారి జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు నారాబత్తుల ఉదయ్ బుధవారం పరీక్షా సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ ఛైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి పరీక్షలను మంచిగా రాయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఉపాధ్యాయులు కోటయ్య పాల్గొన్నారు.



## ఆరోగ్యానికి రక్షణ కవచం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నేటి సమాజంలో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించడం ప్రతి ఒక్కరి జీవితంలో సర్వసాధారణంగా మారి, శరీరానికి సరిపడ పోషకాలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ అధికారి మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లంలలో జడ్పీ హైస్కూల్ నందు ఆశీర్వాద స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా పోషణ్ మేళ కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ఆరోగ్య స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. సామాజిక వయోజన మహిళలకు, కౌమార బాలబాలికలకు అయోడిన్ యొక్క ఉపయోగాలను బలవద్ధకరమైన ఆహారపు అలవాట్లను గురించి వివరించారు. అనంతరం వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ బ్రాహ్మణ వెల్లంల ఇన్చార్జి హెడ్మాస్టర్ నరేష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సిబ్బంది వెంకన్న, సురేష్,అనురాధ, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సురేష్, బాబు అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ అందజేత



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కే ంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 36 మంది విద్యార్థులకు బుధవారం పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఉపేందర్‌రావు సహకారంతో ఫ్యాడ్లు, పెన్నులు, పరీక్ష సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన ఆంగ్ల ఉపాధ్యాయుడు ఉపేందర్‌రావుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు.

## సఫాయి కార్మికులకు సన్మానం



**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** మన పరిసరాలను, పని ప్రదేశాలను శుభ్ర పరుస్తూ స్వచ్ఛత కై నిరంతరం శ్రమిస్తున్న సఫాయి కార్మికులకు సత్కరించుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యం అని భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన స్వచ్ఛత పక్షౌత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత ను ఒ క పనిగా కాకుండా బాధ్యతగా భావించినపుడే స్వచ్ఛ భారతం సాకారమవుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సంస్థ ఏటీఎం డా. రాఘవేంద్ర సింగ్ తో కలిసి వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కే ఎన్ కే ప్రసాద్ , బిల్లా శ్రీనివాస రావు, కృష్ణవేణి, ఆదిమళ్ళ శంకర్, సుమలత, సుమిత్ , నిర్వాహకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెవిలో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పిఎం శ్రీ కె.వి నల్లగొండలో ఆన్లైన్ అడ్మిషన్లకు విశేష స్పందన లభిస్తుందని ప్రిన్సిపాల్ జి శ్రీనివాసులు తెలిపారు. కేవీలో ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 21 వరకు చేసుకోవచ్చని తెలిపారు. వాటిక 3లో 40 సీట్లు ఒకటవ తరగతిలో 40 సీట్లకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈనెల 25, 26 బాల వాటిక 3 ల కు ఆన్లైన్ లాటరీ నిర్వహించబడును అని ప్రతి ఒక్కరు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## తప్పుల తడకగా బడ్జెట్

**ప్రజాపక్షం/గుండాల;** బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తప్పుల తడకగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలు గతి తప్పాయని ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని, మహిళలకు ఇస్తామన్న రూ. 2500, తులం బంగారం, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, ఆసరా, విద్యా భరోసా కార్డులకు నిధులు కేటాయించకుండా రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి మరల ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

## సరుకులు పంపిణీ




**ప్రజాపక్షం/భువనగిరి :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించు కుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుం బాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైద రాబాద్, వారి సౌజన్యంతో బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్, ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఇస్లాంపూర మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.ఇస్తియాక్ అహ్మద్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## డా. విజయకుమార్‌కు సన్మానం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలో వినాయక హాస్పిటల్‌కు చెందిన డా. విజయకుమార్(క్లినికల్ కార్డియాలజిస్ట్)ను బుధవారం బిజెపి నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం గుండెపోటుతో కుప్పకూలిన వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన డా. విజయ కుమార్‌ను అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా, అంజయ్య, భాస్కర్, నారాయణదాస్, చండీశ్వర్, హరి, వజ్ర కుమార్, రాము పాల్గొన్నారు.

## పరీక్షా ప్యాడ్లు పంపిణీ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకటిమామిడిలో శ్రీ ఆద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను ఆ సంస్థ చైర్మన్ మాలత్ వినోద్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో పాస్ కావాలని కోరుకున్న. 9.5 పర్సంటేజ్ వచ్చిన విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రూ.5000 బహుమతి ప్రధానం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నందరాజు గౌడ్, లక్ష్మణ్ నాయక్, సురేష్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి



**ప్రజాపక్షం/కోదాడ :** సూర్యాపేట జిల్లా మహిళ సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన చెందిన ఓరుగంటి విజయలక్ష్మి పాండు ను నియమించినట్లు జిల్లా మహిళ సంఘం అధ్యక్షురాలు గరిణే ఉమా మహేశ్వరి శ్రీధర్ తెలిపారు. బుధవారం కోదాడ పట్టణంలోని కెవిస్ అపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసిన సమావేశంలో విజయలక్ష్మి నియమాకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్య మయహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండేందుకు కృషి చేయాలన్నారు. సేవారంగం, రాజకీయ రంగాలలో సైతం వైశ్య మహిళలు ముందుండాలని సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరుకు పొట్టి శ్రీరాములు పేరును తిరిగి ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆంధ్రకు సంబంధించిన నాయకులు విగ్రహాలు పేర్లతో ఉన వాటిని తొలగించ కుండా తెలుగు విశ్వ విద్యాలయానికి గల పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్య జాతిని అవమానించడమేనని అన్నారు. అధ్యక్ష, కార్యదర్శులను పట్టణానికి చెందిన మహిళలు ఘనంగా శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పయిడిమర్రి నారాయణరావు, పందిరి సత్య నారాయణ, నాగుబండి రమాదేవి, హైమావతి, అత్తులూరి శ్రీదేవి, అర్వపల్లి పద్మావతి, ఆదారపు పద్మావతి, శోభరాణి, భార్గవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

## బడ్జెట్ 3,04,965కోట్లపై పార్టీల అభిప్రాయాలు

**సబ్బండ వర్గాలను విచ్ఛిన్నం చేసే బడ్జెట్ :బిఆర్ఎస్**
**ప్రజాపక్షం/డిండి:** చిత్తశుద్ధి లేని, రాష్ట్రాన్ని దివాలా తీసే విధంగా రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని దీనివల్ల ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి ఎలాంటి ప్రయోజనం లేదని బిఆర్ఎస్ డిండి మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. విద్యా భరోసా కార్డులేదని, రైతు భరోసాకు, నిరుద్యోగ భృతికి ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం దారుణం అని ఆయన అన్నారు.

**కేటాయింపులకు, ఆచరణకు పొంతన లేని బడ్జెట్....బిజెపి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను ఆగం చేసే నిరాశ జనకంగా బడ్జెట్ ఉందని, వ్యవసాయాన్ని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి నమ్మి ఓట్లేసిన ప్రజలకు బడ్జెట్‌లో మొండి చేయి చూపారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి అన్నారు.

**ఆరు గ్యారంటీల అమలు నోచుకోని బడ్జెట్...సిపిఐ**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆరు గ్యారంటీల అమలు సాధ్యం కాని విధంగా కేటాయింపులు జరిపారని, రాష్ట్ర బడ్జెట్ లో అన్ని వర్గాలతో పాటు అభివృద్ధి, సంక్షేమానికి, ఆరు గ్యారంటీల అమలుకు, రైతు భరోసాకు అధిక మొత్తంలో కేటాయింపులు జరిపితే బాగుండేదని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి అన్నారు.

**సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్ర బడ్జెట్...కాంగ్రెస్**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు సమున్నత స్థానం కల్పించి అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజా పాలనలో ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేసే విధంగా బడ్జెట్ కేటాయింపులు జరపడం రాష్ట్ర అభివృద్ధికి సంకేతమని మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు.

## రియలైజేషన్ తప్పనిసరిగా 100శాతం ఉండాలి



**ప్రజాపక్షం/చండూరుః** మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో 100శాతం కూలీల రిపోర్టు ఉండాలని 100శాతం కన్న తక్కువగా రిపోర్టు చేస్తున్న అన్ని గ్రామ పంచాయితీలను సిబ్బంది అంతా ప్రతి రోజు సందర్శించాలని ఎంపిడిఓ బి. యాదగిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం చండూరులోని తన చాంబర్‌లో ఉపాధిహామీ సిబ్బందితో మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90నుంచి 99 పని దినాలు పూర్తి చేసిన ప్రతి కుటుంబం ఈ వారంలో వంద రోజులు పని పూర్తి చేయించాలని అన్నారు. మండలంలో ప్రతి గ్రామ పంచాయితీ పే ఆర్డర్ రియలైజేషన్ తప్పనిసరిగా వందశాతం ఉండాలని ,వంద శాతం కంటే తక్కువగా ఉన్న వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయితీ నర్సరీల పర్యవేక్షణ ప్రతి ఈజిఎస్ సిబ్బంది చేయాలని ఎప్పటికప్పుడు నర్సరీలలో వంద శాతం జర్మినేషన్ ఉండేటట్లు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. సోషల్ ఆడిట్ పారాలకు సంబంధించి జిల్లా కార్యాలయం నుండి వచ్చిన తేదీలలో పూర్తి రిపోర్టలతో వచ్చి ఆడిట్ పారాలను క్లియర్ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎపిఓ శ్రీనివాస్ , టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నాగిళ్ల నర్సింహ్మాకు సన్మానం



**ప్రజాపక్షం/చండూరుః** మండలంలోని తుమ్మపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా వాకర్స్ కమిటీ అధ్యక్షులు ,ఆర్ఎంపిల సంఘం నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నర్సింహ్మా దంపతులు బుధవారం తుమ్మలపల్లిలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పుజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి చైర్మన్ గుండ్రెడ్డి రమ్యా రామలింగారెడ్డి డాక్టర్ నర్సింహ్మాదంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బోయపల్లి రాములుగౌడ్, ఆలయ అర్చకులు కారు వంగ నర్సింహ్మా శర్మ తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఎంఎల్‌సి సత్యం అభినందన సభ

**ప్రజాపక్షం/దేవరకొండ:** భారత కమ్యూనిస్టు పార్టీ ఎంఎల్‌సి, సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యంకు దేవరకొండ నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపేందుకు గురువారం అభినందన సభ దేవరకొండ పట్టణంలోని సిపిఐ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ఏర్పాటు చేసినట్లు సిపిఐ దేవరకొండ మండల పార్టీ కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ అభినందన సభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డిలు హాజరవుతున్నారని ఈసభ విజయవంతానికి నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాధ్యం...



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వర్గీకరణ జాతీయ సమస్య అని రాజ్యాంగ సవరణ జరగకుండా వర్గీకరణ ఎలా సాధ్యపడుతుందని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్ ప్రశ్నించారు. బుధవారం పట్టణంలోని లక్ష్మి కల్యాణ మండపంలో జరిగిన మాలమహానాడు ఆత్మగౌరవ సభలో జిల్లా అధ్యక్షునిగా ఆయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీల మాటలను నమ్మవద్దని, ఐక్యంగా ఉన్న దళితుల్లో చిచ్చు పెట్టేందుకు వర్గీకరణ మొదలుపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341, 16(4)లను సవరించాలంటే పార్లమెంట్‌లో ప్రత్యేక తీర్మాణం చేయాలని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, రాష్ట్ర,జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచానికి స్ఫూర్తి సునీత విలియమ్స్



**ప్రజాపక్షం/మర్రిగూడ:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్, అమెరికా వ్యోమగామి బుచ్ విల్ మోర్లు క్షేమంగా భూమిపైకి తిరిగి రావడంతో బుధవారం మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం ఉపాధ్యాయులు,వై మంజులత,మీనా కుమారి,అమీనా,విద్యార్థులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం పాఠశాల విద్యార్తిని విద్యార్థులకు అంతరిక్షం అంటే ఏమిటి,2024 జూన్ 5న వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఎందుకు వెళ్లారు,వారానికి తిరిగి రావాల్సి ఉండగా ఎందుకు రాలేకపోయారు,ఇన్ని రోజులు అక్కడ ఏం చేశారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్సు పంపిణీ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు, ఈ సందర్భంగా మోర శివ ప్రసాద్ సహకారంతో 50 మంది విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్కేల్స్, మాస బాలరాజు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె శ్రీనివాస్,కృష్ణారెడ్డి, నీలిమ, వేదవతి , హైమావతి జయలక్ష్మి, సిరాజ్ ఉన్నారు.

# బిసి, ఎస్‌సిలకు రిజర్వేషన్ ఆమోదం పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ మండల కేంద్రంలో బీసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపి, అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుఉల అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షురాలు ధనలక్ష్మి, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపిపి జాన్‌యాదవ్, మాజీ జెడ్పిటిసి మారుపాకుల అరుణసురేష్, సినియర్ నాయకులు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు



యూనుస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ హాలియా:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్‌సి వర్గీకరణ అమలుకు శాసనసభ తీర్మానాలు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని మండల పార్టీ



అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు. హాలియాలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌని రాజా రమేష్, చెరుపల్లి ముత్యాలు, దేపావత్ ప్రసాద్ నాయక్, గడ్డం రమణయ్య, నామని సుధాకర్, నిర్మట్ట వెంకటరెడ్డి, మజ్హర్, అన్వరుద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు, శేఖర్ రెడ్డి, పాండు నాయక్, మహమ్మద్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, బిసి లకు 42శాతం రిజర్వేషన్ బిల్లుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపి, మంగళవారం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినందుకు గాను బుధవారం డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు సిఎం రేవంత్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కాశన్న, లక్ష్మణ్, వెంకటేష్, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, వెంకటేష్, ఖలీం, విజయ్‌కుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : తెలంగాణ రాష్ట్ర ముఖ్య



మంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా రిజర్వేషన్లు కేటాయించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. దేశ్ ముఖి గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల శంకర్ యాదవ్, జక్కుల దశరథ్ యాదవ్, కనేమోని శంకర్ యాదవ్, ఇట్టమోని మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ (ఎబిసిడి) బిల్లును, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా మండల కేంద్రంలో అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ, లక్ష్మయ్య, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు పాల్గొన్నారు.





ప్రజాపక్షం/అనంతగిరి: ఎస్సీ వర్గీకరణలకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్దత కల్పించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి మండలి, ఎమ్మెల్యే లకు విద్యావేత్త, మాజీ ఎంపిటిసి మాగి యాకుబ్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

**ప్రజాపక్షం/మోటకొండూరు** : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బిసి, ఎస్‌సి వర్గీకరణ బిల్లు ఉభయ సభలో ఆమోదం తెలిపినందున హర్షం వ్యక్తం చేస్తూ మోటకొండూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ పోరాటమే ఎస్‌సి వర్గీకరణ



**ప్రజాపక్షం/మునుగోడు:** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి మునుగోడు మండల కేందరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం మండల ఎంఆర్‌పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పందుల మల్లేష్, సీనియర్ నాయకులు దుబ్బ గోపాల్,పందుల పర్వతాలు,పగడాల నాగ య్యా, పందుల అశోక్, పందుల నరసింహ, పం దుల భాస్కర్, రవీందర్,పందుల సంపత్, చిరంజీవి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : సామజిక ఉద్యమాల పెద్దన్న మంద క్రిష్ణ మాదిగ 30 యేండ్ల సుధీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేంద్రనాద్ ఓప్రకటనలో తెలిపారు.

**ప్రజాపక్షం/దేవరకొండ**; దేవరకొండ పట్టణంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ విజయోత్సవం సందర్భంగా పద్మశ్రీ మంద కృష్ణ మదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్లె అనిల్, మండల అధ్యక్షులు రోహిత్, సైదులు, నగేష్, సంతోష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునగాల:** ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో మంగళవారం చట్టం చేసినసందర్భంగా బుధవారం మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు గుడిపాటి కనకయ్యా, లంజపల్లి శ్రీనులు ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాతకొట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్యా, గద్దల అశోక్, మొలుగూరి వెంకటేశ్వర్లు, మెరుగు వెంకటేశ్వర్లు, పుల్లూరి వెంకటేశ్వర్లు, పాతకొట్ల విక్రమ్, వివేక్ పాల్గొన్నారు.



## మీ-సేవ కేంద్రాల తనిఖీ

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** కేటీదొడ్డి మండల కేంద్రం తో పాటు నందిన్నే మీసేవ కేంద్రాలను బుధవారం ఈడియం శివ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అ సందర్భంగా మీసేవ కేంద్రాలలోని సిటిజన్ చార్ట్, నోటీస్ బోర్డ్, సర్టిఫికెట్ రిజిస్టర్స్, టోల్ ఫ్రీ కాల్ నంబర్స్ ను ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. మీసేవ కేంద్రాల నిర్వహకులు సిటిజన్ చార్ట్, సర్టిఫికెట్ రిజిస్టర్స్ గురించి వినియోగదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఈడిఎం శివ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించకుండా మీ సేవలపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా నిర్దేశించిన రుసువు మాత్రమే తీసుకోవాలని, అదనం గా తీసుకున్న యెడల మీసేవా కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తగా రేషన్ కార్డు సర్వీసులకు




రూ.45 మాత్రమే చెల్లించాలని వినియోగదారులకు సూచించారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీసేవ కేంద్రాల కర్తవ్యం అని ఆయన తెలిపారు. ధరల పట్టిక కూడా క్షుణ్ణంగా కేంద్రాలలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీసేవ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సురేష్ మీసేవ నిర్వాహకులు మౌలాలి, వెంకటేష్, రవి ఉన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యార్థులు వ్రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరిగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా

## బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పట్ల హర్షం

**ప్రజాపక్షం/మోటకొండూరు** : స్థానిక సంస్థలలో, విద్యా ఉద్యోగాలలో బీసీలకు రిజర్వేషన్‌లు 42 శాతం ఇస్తూ రాష్ట్ర శాసనసభలో ఆమోదం తెలపడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ బోలగాని జయరాములు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలుపడం కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ చేసిన తీర్మానాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, మంత్రులు అందుకు చొరవ చూపాలని బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని జయరాములు కోరారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలో గలప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల గల హజ్రత్ ఖాజ సయ్యద్ అమీరుద్దీన్ చిస్తి మీర్జాయి ఖలందరీ హజ్రత్ ఖాజ సయ్యద్ యూసుఫోద్దీన్ చిస్తీ మీర్జాయి ఖలందరీ దర్గా వద్ద నిర్వహించబోయే 76వ ఉర్సె షరీఫ్ సందర్భంగా 20వ తేదిన నిర్వహించబోయే గందోత్సవం అనంతరం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ దర్గా కమిటి సభ్యులకు రూ. 20వేలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్ మహ్మద్, రషీద్, సురేష్, బాసీత్, జహంగీర్, కరీం, అవెజ్, దర్గా కమిటి సభ్యులు చాంద్‌పాషా, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశలు ప్రతిబింభించని రాష్ట్ర బడ్జెట్

**-హామీల అమలు సందిగ్ధమే : సిపిఐ నేత బాగం**




**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ మూడు లక్షల కోట్ల రూపాయలు దాటినప్పటికీ బడ్జెట్‌ను పరిశీలిస్తే ప్రజల ఆశలు ప్రతిభింభించేలా లేవని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రజల ఆశలను ఈ బడ్జెట్ నెరవేర్చదని ఆయన స్పష్టం చేశారు. బడ్జెట్‌పై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హామీల అమలుకు రూ. 56వేల కోట్లు కేటాయించినప్పటికీ హామీల అమలు నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. సాగునీటికి రూ. 23వేల కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. విద్య, వైద్య రంగాలకు కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. గత ఏడాది కంటే విద్యా రంగానికి బడ్జెట్ పెరిగిన ఆశించిన స్థాయిలో లేదన్నారు. పంచాయతీరాజ్ శాఖకు బడ్జెట్ కేటాయింపుల్లో గతేడాది కంటే తగ్గాయని హేమంతరావు తెలిపారు. వ్యవసాయ శాఖకు గతేడాది కంటే బడ్జెట్ పెంచడం ఆహ్వానించదగిన పరిణామమే అయిన ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగానికి మరిన్ని కేటాయింపులు జరపాల్సి ఉందన్నారు. విద్య, వైద్య రంగాలను విస్మరించినట్లుగానే సంక్షేమ రంగం పట్ల కూడా బడ్జెట్‌లో వివక్ష ప్రదర్శించారని హేమంతరావు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రం ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయిందని రాష్ట్ర బడ్జెట్ పరిశీలిస్తే అప్పులు తేస్తేనే రాష్ట్రం నడిచే పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన దానిలో రైతుభరోసాకు, విద్య, వైద్య రంగాలకు కేటాయించిన దానిలో జీత భత్యాలకే సింహ భాగం ఖర్చు అవుతుందని హేమంతరావు తెలిపారు. ఎస్సి, ఎస్టిలకు కేటాయింపులు ఉన్న నిధులు ఖర్చు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఎస్సి, ఎస్టి కేటాయింపులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని నిధుల మళ్లింపు ప్రక్రియకు స్వస్తి పలకాలన్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులను తూచ తప్పకుండా అమలు చేయాలని ఆయన సూచించారు. గొప్పలకు పోకుండా అంకెల గారడీ లేకుండా బడ్జెట్‌ను రూపొందించడం ప్రశంసనీయమని హేమంతరావు తెలిపారు. బడ్జెట్ తీపి, చేదుల మేళవింపులా ఉందని ఇప్పుడు అంకిత భావంతో వివిధ రంగాలకు కేటాయించిన వాటిని అమలు చేయాలని హేమంతరావు కోరారు.

# సంక్షేమానికి కేటాయింపులు తగ్గడం శోచనీయం

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ఖమ్మం :** సంక్షేమ రంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గడం శోచనీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. బడ్జెట్‌పై జిల్లా ప్రజలు అనేక ఆశలు పెంచుకున్నారని ఆశలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన జరగలేదని ఆయన తెలిపారు. బడ్జెట్‌పై భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పక్షాన సురేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ఈ బడ్జెట్ దోహదం చేసే దిశగా లేదన్నారు. గత బడ్జెట్‌తో పోల్చినప్పుడు వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెరిగినా రైతు భరోసాకే సగం బడ్జెట్ సరిపోతుందని గ్రామ పంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వేళ పంచాయతీరాజ్ శాఖకు నిధుల కేటాయింపు తగ్గించడం శోచనీయమన్నారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను చూస్తే సీతారామ ప్రాజెక్టు నిర్మాణం మరి కొంత కాలం జాప్యం జరిగే అవకాశం కనిపిస్తుందన్నారు. బడ్జెట్‌లో అంకెల గారడీ లేకపోయినా వాస్తవ కేటాయింపులు ఆశించిన స్థాయిలో లేవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు మహిళలకు పేద, మధ్యతరగతి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేవిధంగా బడ్జెట్ రూపకల్పన చేసి ఉండాల్సి ఉందన్నారు. మరో పక్క కేంద్రం వివక్ష ప్రదర్శిస్తున్న తరుణంలో హామీల అమలు కూడా ఒక సవాల్‌గానే మారుతుందని సురేష్ అభిప్రాయపడ్డారు. సంక్షేమ రంగాలకు కేటాయించిన దానిలో ఎటువంటి కోతలు లేకుండా చూడాలని సురేష్ కోరారు. వ్యవసాయ, వైద్య, విద్య, సంక్షేమ రంగాలకు కేటాయింపులపై కమ్యూనిస్టు పార్టీ అసంతృప్తి వ్యక్తం చేస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికీ గత బడ్జెట్‌తో పోల్చినప్పుడు ఫర్వాలేదనిపించినా ప్రజల ఆశలు ప్రతిఫలించే అవకాశం కనిపించడం లేదని సురేష్ అభిప్రాయపడ్డారు.

# ప్రజారంజక బడ్జెట్

**-కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ శాసన సభలో డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బుధవారం బడ్జెట్ ప్రజారంజక బడ్జెట్‌గా ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పునర్జీవానికి పునాది వేసిందన్నారు. బడ్జెట్‌లోఅన్ని వర్గాలను కలుపుతూ అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని పువ్వాళ్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క రాజ్యాంగబద్ధంగా భావిభారత పౌరుల మనుగడను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపుదిద్దారన్నారు. గత దశాబ్ద కాలం పాలించిన ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించి రాష్ట్రాన్ని అదోగతిపాలు చేశారన్నారు. నేడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలనను అందిస్తుందన్నారు. ప్రజారంజకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు కాంగ్రెస్‌పార్టీ తరుపున, జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు రూ.24,438 కోట్లు, విద్యుత్ శాఖకు రూ. 21,221 కోట్లు, ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌లో అధిక మొత్తం కేటాయించిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి రంగాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు.

# ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలి




**ప్రజాపక్షం/భద్రాచలం :** ఉస్మానియా క్యాంపస్‌లో అప్రజాస్వామిక పోకడలు సరికాదని, నియంతృత్వ విధానంలో జారీ చేసిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వర్క్ అజిత్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాలకు ఉస్మానియా కేంద్రబిందువని, కానీ ఇప్పుడు రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని ఆంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. క్యాంపస్‌లో నినాదాలు, పోరాటాలు, ధర్నాలు ఉండరాదంటూ రిజిష్టర్ నరేష్ రెడ్డి చేత సర్క్యూలర్ జారీ చేయించడం మంచిపద్ధతి కాదన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణే ఏడో గ్యారెంటీ అంటూ ప్రగతి భవన్ కంచెలను తీసేసిన రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉస్మానియాలో ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. విద్యార్థుల సమస్యలు అనేకం ఉన్నాయని, మెస్ బకాయిలు, ఉపకార వేతనాలు, హాస్టల్ మరమ్మత్తులు పెండింగ్ ఫెలోషిప్‌లు, విద్యారంగ అభివృద్ధి కోస ం నిధులు, నూతన భవనాలు, రెగ్యులర్ కోర్సులకు సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సు పేరుతో వేలాది రూపాయల ఫీజులు పెంపు వంటివాటిపై విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, వీటి గురించి మాట్లాడకుండా విద్యార్థులు గొంతునొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాపాలన పేరుతో నియంతృత్వాన్ని అమలు చేయడం మంచిపద్ధతి కాదని, జారీ చేసిన సర్క్యూలర్‌ను వెంటనే వెనక్కు తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ, నాయకులు కమల్ రాజ్, వినయ్ తదితరులున్నారు.

# గత బడ్జెట్లకు భిన్నంగా రాష్ట్ర బడ్జెట్

**-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్:** గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ట్లు భిన్నంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తమ బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని, గతంలో అంకెల గారడీ స్పష్టంగా కనిపించగా ప్రస్తుత బడ్జెట్ వాస్తవానికి దగ్గరలో ఉందని, గత బడ్జెట్ కంటే 14,505 కోట్లు తగ్గుదలతో బడ్జెట్ ప్రెవేశపెట్టడం ఇందుకు నిదర్శనమని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. అసెంబ్లీలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై సాబీర్ పాషా స్పందిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ముందస్తు వ్యూహంలో భాగమేనన్నారు. ఆరు గ్యారంటీలకోసం 56 వేళా కోట్లు కేటాయించడం ఆహ్వానించదగిందే అయినప్పటికీ ఆచరణ అనుమానమేనన్నారు. వ్యవసా రంగానికి బడ్జెట్ పెంచి సాగునీటి ప్రాజెట్లులకు కేవలం రూ.23వేళా కోట్లు మాత్రమే కేటాయించడం సరైంది కాదన్నారు. విద్య, వైద్య రంగాలకు, సంక్షేమ రంగానికి అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రము రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోందని, అప్పులు తెస్తేనే రాష్ట్ర నడిచే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఎస్సి, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని, ఐతే వీరికి కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా రంగాలకు కేటాయించిన బడ్జెట్లోని ప్రతి పైసా పూర్తి స్థాయిలో ఖర్చుచేస్తేనే ప్రజలు హర్షిస్తారాన్ని అన్నారు.

# జిల్లాకు అన్యాయం చేసిన రాష్ట్ర బడ్జెట్ : నున్నా



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మంజిల్లాకు ఈ బడ్జెట్‌లో తీరని అన్యాయం జరిగిందని సిపిఎం ఖమ్మంజిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లాకు ఒరిగింది ఏమి లేదని ఆయన అన్నారు. బడ్జెట్‌పై నున్నా నాగేశ్వరరావు స్పందిస్తూ సీతారామ ప్రాజెక్టుకు కేవలం రూ. 699 కోట్లు కేటాయించడం చూస్తుంటే ఈ జిల్లాకు అన్యాయం జరిగిందన్నారు. అంచనా వ్యయం పెరుగుతుందని కేటాయింపులు తగ్గిపోతున్నాయని ఆయన తెలిపారు. సీతారామ పట్ల వివక్ష అప్పుడు ఇప్పుడు కొనసాగుతూనే ఉందన్నారు. బిసి సంక్షేమానికి రూ. 20వేల కోట్లు కేటాయించాలని బిసి డిక్లరేషన్ ప్రకారం ఎందుకు కేటాయింపులు జరపలేదని నున్నా ప్రశ్నించారు. ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌కు పరిష్కారం లభించలేదని ఆయన అన్నారు. మూడు లక్షల కోట్లకు పెంచినా ఆదాయ మార్గాలను విశ్లేషించలేదని నున్నా ఆరోపించారు. మిర్చి రైతును ఆదుకునేందుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడం శోచనీయమన్నారు.

# రైతాంగానికి ఇచ్చిన హామీని అమలు చేసే బడ్జెట్

**-సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు నల్లమల**



**ప్రజాపక్షం/ఖమ్మం :** మొత్తం బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు 15 శాతం నిధులు కేటాయించడం హర్షించదగిన పరిణామమని సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన సంతృప్తిని వ్యక్తం చేస్తూ కేటాయింపులపై హర్షం వెలిబుచ్చారు. వ్యవసాయం, నీటిపారుదల, పశు సంవర్థక శాఖలకు కలిపి 15 శాతం నిధులు కేటాయించారని ఈ కేటాయింపులతో రైతాంగానికి ఇచ్చిన హామీలు నెరవేరతాయన్నారు. సీతారామ ప్రాజెక్టుకు రూ. 700 కోట్లతో పాటు భక్తరామదాసు, తాలిపేరు, పెద్దవాగు, కిన్నెరసాని ప్రాజెక్టులకు, వైరా ప్రాజెక్టు ఆధునీకరణకు నిధులు కేటాయించినందుకు నల్లమల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రసాయనిక ఎరువులతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు భూమి సారం కోల్పోతుందని ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను మళ్లించే క్రమంలో మరిన్ని నిధులు సేంద్రియ వ్యవసాయానికి కేటాయిస్తే బాగుండేదని నల్లమల అభిప్రాయపడ్డారు.

# ఎంఈవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రఘునాథపాలెం మండల కేంద్రంలో విద్యావనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పిఆర్‌టియు ఆధ్వర్యంలో డిఆర్‌డిఏ సన్యాసయ్యకు బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వరరావు (వైవి) మాట్లాడుతూ రఘునాథపాలెంలో విద్యావనరుల కేంద్రం లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు సర్వీస్, శిక్షణా కార్యక్రమాల విషయంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో రఘునాథపాలెం మండలంలో నిర్మించిన విద్యావనరుల కేంద్రంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఐకెపి వారు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తక్షణమే వారిని ఖాళీ చేయించి మండల విద్యావనరుల కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు విద్యాశాఖకు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రఘునాథపాలెం మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గుర్రం కేశవరావు, తుమాటి సైదబాబు, అర్బన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుడిపుడి శ్రీనివాసరావు, బి. రవికిరణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రత్నకుమార్, కెవి రమణ, రెబ్బా శ్రీనివాసరావు, వెంకన్న, ఆంజనేయులు, సత్యం, జబ్బార్, సురేష్, సతీష్, నారాయణరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.